క్లుప్తంగా

పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఎలగందుల రాజేశం గురువారం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు దేవి జనార్దన్, ఎండీ అష్రఫ్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ సిరిపురం సత్యనారాయణ, ధర్మపురి దేవస్థానం డైరెక్టర్ జైన రాజమౌళి పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్డీవో

రామగిరి: అధికారులు నిర్ణీత సమయానికి కార్యాలయాలకు వచ్చి దరఖాస్తులు స్వీకరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీవో హనుమానాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఆదివారంపేటలో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క, సర్పంచ్ మైదం కుమార్, మండల ప్రత్యేకాధికారి సాయినాథ్, తహసీల్దారు రాంచందర్‌రావు, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో భాస్కర్, ఏపీవో స్వరూపరాణి పాల్గొన్నారు.

ఎప్పుడు కూలుతుందో!



కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎండిపోయి ఉన్న చెట్టు ప్రమాదంగా ఉంది. నిత్యం విద్యార్థులు తిరిగే పాఠశాలలో ఎండిపోయి ఉన్న చెట్టు గాలికి, వర్షాలకు నేలకూలుతుందనే భయం నెలకొంది. ఎలాంటి ప్రమాదం జరగక ముందే చెట్టును తొలగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉమాశంకర్

జ్యోతినగర్: రాష్ట్ర గాండ్ల కులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం నూతన సంవత్సరం–2024 క్యాలండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఎన్టీపీసీ కృష్ణానగర్‌లోని సురేశ్ కట్టె గానుక మిల్లు వద్ద జరిగిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం అఖిలగాండ్ల తెలకుల సంఘం అధ్యక్షుడు బొల్లం ఉమాశంకర్, గాండ్ల సంఘం సీనియర్ నాయకుడు లెక్కల శేఖరయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. రాష్ట్ర గాండ్ల కులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కం మారుతి, సంఘం నాయకులు జక్కం సత్యనారాయణ, జక్కం సురేశ్ పాల్గొన్నారు.

దత్తాత్రేయ ఆలయంలో అనఘాష్టమి వ్రతం



వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

మంథని: మంథనిలోని శ్రీదత్తాత్రేయ స్వామి ఆలయంలో గురువారం అనఘాష్టమి వ్రతం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెంకట్రాజం దత్తాత్రేయ, అనఘాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

8న మండల పరిషత్ సమావేశం

సుల్తానాబాద్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 8వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. ఎంపీపీ బాలాజీరావు అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరుకానున్నారని, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రైల్వేగేట్ రిపేర్.. తప్పని తిప్పలు

- 3 నుంచి 12వ తేదీ వరకు పనులు..
- ముందస్తు సమాచారం లేకుండా గొల్లపల్లి గేట్ వద్ద మరమ్మతు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని వినతి



సుల్తానాబాద్‌లో రైల్వేగేట్ మరమ్మతు చేస్తున్న కార్మికులు



ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అధికారులు

సుల్తానాబాద్: పట్టణం నుంచి కాల్వశ్రీరాంపూర్, ఓదెల, జమ్మికుంటకు వెళ్లే ప్రధాన రహదారిపై గొల్లపల్లి వద్ద ఉన్న రైల్వేగేట్ మరమ్మతు కారణంగా వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. రైల్వే అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో గేటు వద్దకు చేరుకొని వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పదిరోజులపాటు గేటు రిపేర్ ఉండడంతో ప్రయాణికులకు తిప్పలు తప్పేడం లేదు. రైల్వే అధికారులు ప్రజలు, వ్యాపారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రైల్వే గేట్ మరమ్మతులని ఫ్లెక్సీ ఏర్పాటు చేసి మరమ్మతు చేయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

వాహనదారులకు తప్పని తిప్పలు

పట్టణానికి ఆనుకొని ఉన్న గొల్లపల్లి రైల్వేగేట్ వద్ద మరమ్మతు పనులు చేపడుతుండడంతో సుల్తానాబాద్ మండల ప్రజలతో పాటు కాల్వశ్రీరాంపూర్, ఓదెల, జమ్మికుంటకు వెళ్లే ప్రయాణికులు, వ్యాపారం చేసే వాళ్లు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రైల్వే అధికారులు ప్రజలకు ముందుగా సమాచారం ఇస్తే ఇబ్బందులు ఉండేవి కావని, అధికారులకు మంగళవారం రాత్రి సమాచారం ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కరీంనగర్ నుంచి వెళ్లే ట్రైన్ సైతం రద్దయింది. ఈ ట్రైన్‌లో పలు ప్రాంతాల్లో సింగరేణి ఉద్యోగం చేసే కార్మికులు వెళ్లి వచ్చేవారు.

ఆర్టీసీ బస్సులు నిలిపివేత..

కరీంనగర్ టు డిపో, హుజూరాబాద్, గోదావరిఖనికి చెందిన ఆర్టీసీ బస్సులు సుల్తానాబాద్ మీదుగా గుంపుల, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండల హెడ్‌క్వార్టర్లతో పాటు జమ్మికుంటకు నాలుగు ట్రిప్పుల చొప్పున విద్యార్థులను, సింగరేణి ఉద్యోగులను, ప్రజలను, వ్యాపారులను సుల్తానాబాద్ మండల కేంద్రానికి చేరవేస్తాయి. ప్రస్తుతం ఈ రూట్‌లో ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు.

సమాచారం ముందే ఇవ్వాల్సింది



రైల్వే గేటు మరమ్మతు చేస్తామని అధికారులు తప్పనిసరిగా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాల్సింది. దీంతోపాటు మరో రహదారి చూపించి పనులు చేయాల్సింది. తూతూ మంత్రంగా అధికారులకు సమాచారం ఇచ్చి చేయడం సరికాదు. ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు.

– సూర శ్యామ్, జేఏసీ జిల్లా కన్వీనర్, సుల్తానాబాద్

తొందరగానే పూర్తి చేస్తాం



12వ తేదీ వరకు మరమ్మతు పనులు చేస్తామని చెప్పినప్పటికీ తొందరగానే పూర్తి చేస్తాం. మరమ్మతు చేయాలని ఉన్నత అధికారుల ఆదేశం మేరకు టెక్నికల్ అధికారులు పనులు చేస్తున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చాం. మరమ్మతు పనులకు అందరూ సహకరించాలి.

– శ్రీహరి, రైల్వేస్టేషన్ మాస్టర్, సుల్తానాబాద్

ఆర్థికంగా భారం అవుతోంది



సుల్తానాబాద్ రైల్వేగేట్ మరమ్మతు చేస్తుండడంతో సుల్తానాబాద్‌కు వెళ్లాలంటే పెద్దపల్లికి వెళ్లి రావాల్సిన పరిస్థితి. డబ్బులు అధికంగా ఖర్చు అవుతున్నాయి. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా భారమవుతోంది. సుల్తానాబాద్‌కు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలి.

– బోయిని మల్లేశ్, కొలనూర్

పనుల్లో వేగం పెంచాలి



సుల్తానాబాద్ రైల్వే గేట్ మరమ్మతు చేస్తుండడంతో పెద్దపల్లి మీదుగా కాల్వశ్రీరాంపూర్ రావాల్సి వస్తోంది. సమయానికి వాహనాలు రాకపోవడంతో కూరగాయల వ్యాపారం సాగడం లేదు. మరమ్మతు పనులు వేగవంతం చేసి రైల్వేగేటును వెంటనే పునరుద్ధరణ చేయాలి.

– వనమాల, కూరగాయల వ్యాపారి, కాల్వ శ్రీరాంపూర్

ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



సుల్తానాబాద్: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్: ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. గురువారం పట్టణంలోని 11, 12వ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, స్పెషల్ ఆఫీసర్ భాస్కర్‌నాయక్, కౌన్సిలర్లు రాజయ్య, తిరుపతి, నాయకులు మినుపాల స్వరూప, ప్రకాష్‌రావు, అంతటి అన్నయ్యగౌడ్, బిరుదు కృష్ణ, మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, వేగోళం అబ్బయ్యగౌడ్, రాజు, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, కుమార్ కిషోర్ పాల్గొన్నారు.

పక్కాగా ఆరు గ్యారంటీలు అమలు

సుల్తానాబాద్‌రూరల్: ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు అవుతాయని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని తొగర్రాయిలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ స్వరూపరాణి, వైస్ ఎంపీపీ కోట స్వప్న పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరు గ్యారంటీలు

జూలపల్లి: కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెద్దపల్లి–జూలపల్లి డబుల్‌రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం..

ఎమ్మెల్యేగా గెలిచిన విజయరమణరావు మొదటిసారిగా మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించారు. బాలరాజుపల్లెలో మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, ఏవో ప్రత్యూష, జూలపల్లిలో సర్పంచ్ నర్సింహయాదవ్, డీఈవో మాధవి, ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో వేణుగోపాలరావు, తహసీల్దారు బషీరొద్దీన్, ధూళికట్ట, జూలపల్లి సింగిల్‌విండో చైర్మన్లు వేణుగోపాలరావు, కొంజెర్ల వెంకటయ్య, ఎంపీటీసీ మమత ప్రదీప్, ఉపసర్పంచ్ మహేశ్, వైద్యాధికారి సంపత్‌రెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



ముత్తారం: క్యూలో ఉన్న మహిళలు



యైటింక్లయిన్‌కాలనీ: దరఖాస్తు స్వీకరణ

ముత్తారం: మండలంలోని పోతారం, ముత్తారం, ఇప్పలపల్లిలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. పోతారంలో 378, ముత్తారంలో 1425, ఇప్పలపల్లిలో 285 దరఖాస్తులు వచ్చాయి. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, తహసీల్దార్ బండి రాజేశ్వరి, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, ఎంపీవో బైరి వేణుమాధవ్, సర్పంచులు నెత్తెట్ల మహేందర్, తూటి రజిత, ఉప్పు సుగుణ పాల్గొన్నారు.

పాలకుర్తి మండలంలో..

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీల పథకాల అమలుకోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు పాలకుర్తి మండలంలో ముగిశాయి. గురువారం ముంజంపల్లి, ఉండేడ, గుంటూర్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలన సభలు నిర్వహించగా మండల తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో లలిత దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని 19 గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో మొత్తం 11,104 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

మూడు గ్రామాల్లో..

ధర్మారం: మండలంలోని మూడు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో 421 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జయశీల తెలిపారు. మండలంలోని నర్సింహులపల్లి, పైడిచింతలపల్లి, సాయంపేట గ్రామాలలో గ్రామ సభలు జరిగాయి. కాగ ఈ నెల 28 నుంచి ప్రారంభమైన గ్రామసభలలో ఇప్పటి వరకు 17356 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

ముస్త్యాలలో..

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలంలోని ముస్త్యాల, ఆదివారంపేట్ గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమానికి ఆర్డీవో హనుమానాయక్, ఎంపీడీవో ఇనుముల రమేశ్, ఎమ్మార్వో రామచంద్రరావు, స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్, డీఎల్పీవో రాంబాబు, సర్పంచులు మైదం కుమార్, రామగిరి లావణ్యనాగరాజు, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, ఎంపీవో కటకం భాస్కర్, ఏఈ రవికుమార్, ఏవో మోహన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో గ్రామసభ

కమాన్‌పూర్: మండలంలోని నాగారం గ్రామంలో అధికారులు గురువారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసీల్దార్ మోహన్‌రెడ్డి, సర్పంచ్ ఇటవేన కొమురమ్మ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా న్యాతరి పోచయ్య

ఎలిగేడు: ఎస్సీ ఏ, బీ, సీ, డీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కన్వీనర్‌గా న్యాతరి పోచయ్య, కోకన్వీనర్‌గా జల్లి రమేశ్‌ను గురువారం మండల ఇన్‌చార్జి సిరిసిల్ల శంకర్ మాదిగ, కవ్వంపల్లి బాపయ్య మాదిగ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపివేతపై ఫిర్యాదు



జ్యోతినగర్: కొత్త సంవత్సర వేడుకల శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే ఫొటోతో ఉన్న ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారని డీసీసీ అధికార ప్రతినిధి వెంగల బాపు ఎన్టీపీసీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్‌కు చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వెంగల బాపు, అతని భార్య మాజీ కార్పొరేటర్ వెంగల పద్మలత కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపే క్రమంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌తో పాటు పలువురి ఫొటోలతో నర్రాశాలపల్లె వినాయకుడి షెడ్ వద్ద, ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో కట్టిన రెండు ఫ్లెక్సీల్లో ఉన్న తమ ఫొటోలు ఉన్న ప్రదేశాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారని తెలిపారు. ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి ఫ్లెక్సీ చింపివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన సీఅండ్‌ఎండీ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఅండ్‌ఎండీ

గోదావరిఖని: ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (1620/1982) నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంస్థ సీఅండ్‌ఎండీ బలరాం గురువారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు యాట ఓదెలు, గంగారపు లింగమూర్తి, రామచందర్, మోహన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సీఅండ్‌ఎండీని కలిసిన కార్పొరేటర్

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సీఅండ్‌ఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరాంనాయక్‌ను రామగుండం 15వ డివిజన్ కార్పొరేటర్ శంకర్‌నాయక్ గురువారం కలిసి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 8వకాలనీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిహరనాయక్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన గెజిటెడ్ అధికారులు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు గురువారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ అరుణశ్రీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, నాయకులు అలివేణి, కవిత, రమేశ్, రవికుమార్, శ్రీనివాస్, దత్తాద్రి తదితరులున్నారు.

క్రైస్తవుల అభివృద్ధికి కృషిచేస్తా



వార్డుసభలో ఎమ్మెల్యేకు ఉత్సాహంగా షేక్‌హ్యాండ్ ఇస్తున్న మహిళలు

గోదావరిఖనిటౌన్: రామగుండం ప్రాంత క్రైస్తవ కుటుంబాల అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక దుర్గానగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అభినందన ఆశీర్వాద సభకు హాజరై మాట్లాడారు. అనంతరం ఐపీఎఫ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఐపీఎఫ్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎం.ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాశ్, ఐపీఎఫ్ జనరల్ సెక్రటరీ పాస్టర్ జి.థామస్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ కె.లాజరస్, జాయింట్ సెక్రటరీ పి.ఇశ్రాయేలు, ట్రెజరర్ పాస్టర్ ఎం.మహిపాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు నెల్సన్, గాబ్రియేల్, సామ్యూల్, అభిషేక్‌పాల్, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా అభయహస్తం

కోల్‌సిటీ/ఫెర్టిలైజర్‌సిటీ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తాయని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధి 46వ డివిజన్ కాకతీయనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడారు. అలాగే 14వ డివిజన్ వీర్లపల్లిలో గ్రామ సభను ప్రారంభించారు. సంక్షేమ పథకాల కోసం దళారులు ప్రలోభాలకు గురి చేస్తే నేరుగా తనకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమాల్లో మేయర్ బంగి అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పాతిపెల్లి లక్ష్మీ ఎల్లయ్య, నాయకులు ఫక్రొద్దీన్, తిప్పరాపు శ్రీనివాస్, రాజిరెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను గురువారం రాత్రి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. కార్పొరేటర్లు కల్వల శిరీష సంజీవ్, మహంకాళిస్వామి, బొంతల రాజేశ్, పెద్దెల్లి తేజస్విప్రకాష్, ముస్తఫా, నడిపెల్లి రామ్మోహన్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్‌లు అందించాలని వినతి



వినతిపత్రంతో అధికారులు

గోదావరిఖని: కోలిండియాలో అధికారులకు మూడోసారి ఇచ్చిన విధంగా ల్యాప్‌టాప్‌లను సింగరేణి అధికారులకు అందించాలని సీఎంఓఏఐ నాయకులు కోరారు. గురువారం సీఅండ్‌ఎండీకి వినతిపత్రం పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌మూలంగా ల్యాప్‌టాప్‌ల పంపిణీ వాయిదా పడిందని, సింగరేణి అధికారులకు రెండోసారి ల్యాప్‌టాప్‌లు అందించాలని పేర్కొన్నారు. అలాగే అధికారుల పిల్లలకు ఐఐటీ, ఐఐఎం ఫీజు రీయింబర్స్‌మెంట్, దివ్యాంగ అధికారులకు 4శాతం పెర్క్స్ అదనంగా చెల్లించాలన్నారు. గత స్ట్రక్చర్ మీటింగ్‌లో హామీ ఇచ్చిన న్యాయమైన, పారదర్శకమైన ప్రమోషన్‌పాలసీ, ఇతర సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు. సమస్యల సాధనకు త్వరలో సీఅండ్‌ఎండీని కలవనున్నట్లు పేర్కొన్నారు. ఆర్జీ–1 సీఎంఓఏఐ అధ్యక్షుడు పొనుగోటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ మధుకుమార్, డేవిడ్, రాములు పాల్గొన్నారు.

కోట రవీందర్‌రెడ్డికి సన్మానం



సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

రామగిరి: ఆర్జీ–3 డివిజన్ ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డిని గురువారం యాదవ సంఘం నాయకులు సెంటినరీకాలనీ శ్రీపాద భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ నెల 27న జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్జీ–3 డివిజన్‌లో ఐఎన్‌టీయూసీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన రవీందర్‌రెడ్డిని సన్మానించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం రాంచందర్‌రావు, ఓసీపీ–2 ఫిట్ సెక్రటరీ ఉయ్యాల కుమార్ స్వామి, పీవీ గౌడ్, యాదవ సంఘం నాయకులు మఠ్రి ఓదెలు, గొర్రె నరేశ్‌యాదవ్, సాంబయ్య, రాంచందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

పీఎం మోదీతోనే దేశాభివృద్ధి



అభివృద్ధిపై ఎల్‌ఈడీ ద్వారా ప్రదర్శన

సుల్తానాబాద్‌రూరల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి చెందిందని బీజేపీ రాష్ట్ర ఎస్సీమోర్చా అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో గురువారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ఎల్‌ఈడీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పీఎం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సర్పంచ్ బండారి రమేశ్, డాక్టర్ చొక్కరావు, ఏఎన్‌ఎంలు జమున, స్వరూప ఉన్నారు.

నేడు అబ్బాపూర్‌లో ప్రభుత్వ విప్ పర్యటన

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో శుక్రవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పర్యటించనున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నిర్వహించే ప్రజాపాలన గ్రామసభను ప్రారంభించనున్నారు. విజయం సాధించి మొదటిసారిగా గ్రామానికి విచ్చేస్తున్న విప్‌కు ఘన స్వాగతం పలికేందుకు గ్రామంలో ఏర్పాట్లు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.